
# తిరుపతి లడ్డు

- జి. సీతారామ



**లక్ష్మణ్‌కి వున్నట్లుండి ఒక సంగతి జ్ఞాపకం వచ్చింది. అతను ఇండియా వచ్చి ఇరవై ఎనిమిది రోజులయింది. ఆ రోజు వాళ్ళకు జరిగిన గౌరవం ఎవరికీ సాధారణంగా జరగదు.**

దేవాదాయాల మినిష్టరుగారు స్వయంగా హైదరాబాదు నుంచి వచ్చారు. తిరుపతి ఎయిర్ స్ట్రిప్ నుండి తిరుమల గెస్టు హౌసును చేరుకున్న గ్రూప్‌ని ఆయన స్వయంగా రిసీవ్ చేసుకున్నారు. వచ్చిన పది మందిని తనతో ఆలయానికి తీసుకు పోయారు. పోలీసుల బందోబస్తుతో అన్ని దర్శనాలు ఆపేసి అమెరికా నుండి వచ్చిన గ్రూప్‌ని తీసుకెళ్ళి ప్రత్యేకంగా దైవ దర్శనం చేయించారు. దైవ సాన్నిధ్యంలో అరగంట వరకూ అన్ని పూజలూ జరిగాయి. వచ్చిన వారికి శాలువలు కప్పి అన్ని లాంఛనాలతోనూ సత్కరించారు.

భారత దేశం అంతా పర్యటించి వచ్చిన లక్ష్మణ్ చాలా చాలా సంతోషించాడు.

మంత్రి గారు వెళ్లిపోయిన తరువాత గెస్టు హౌసు చేరుకున్నాడు.

తిరుమల శిఖరాల ఔన్నత్యం, పరిసరాల పారిశుధ్యం కోసం జరిగే ప్రయత్నాలు, కళ్యాణ చక్రవర్తి ఆలయ సౌందర్యం, భారతదేశం అన్ని ప్రాంతాల నుండి వచ్చిన జనుల మహా సముద్రాన్ని చూసి లక్ష్మణ్ ముగ్ధుడయ్యాడు.

లంచ్‌కి ఇంకా వ్యవధి వుంది. ఫుడ్ పాకెట్లు న్యూయార్కు నుండి మద్రాసు వచ్చాయి. స్పెషల్ ఎయిర్ కండిషన్డు వానులో తిరుమలకు ఒక అరగంట కిందటే చేరుకున్నాయి. లంచ్ సెర్వ్ చేయడానికి ఇంకా ఒక గంట వ్యవధి వుంది కనుక లక్నోలో షాపింగ్ చేసినప్పుడు కొన్న షరాయి, కుర్తా తొడుక్కొని లక్ష్మణ్ పచార్లు చేస్తుండగా, అతనికా సంగతి జ్ఞాపకం వచ్చింది.

"లక్ష్మణ్! నీ ఇటినరీ అంతా చూశాను. ఓరియంటల్ ట్రావెల్ సర్వీసెస్ వారు నీకు ఇండియా అంతా చూపిస్తున్నారు. అటు కాశ్మీరం నుంచి ఇటు కన్యాకుమారి వరకు, అటు గుజరాత్ నుంచి ఇటు అస్సాం వరకు, చూడవలసిన ప్రదేశాలన్నీ - అరణ్యాలు, కొండలు, వాగులు, ఎడారులు సహితం అన్నీ చూపిస్తు న్నారు. హార్ట్ ఆఫ్ ది డిజర్టులో కూడా న్యూయార్క్ సెవెన్ కోర్సు డిన్నర్ సెర్వ్ చేస్తున్నారు. ఒక నెల్లాళ్ల వ్యవధిలో శరీరం కంద కుండా, ఒక నిమిషం వ్యర్థం కాకుండా నీకు రెడ్ కార్పెట్ పరచి చాలా అద్భుతంగా భారత దేశ. మంతా తిప్పతారు. కానీ..." సందేహంతో బ్రదర్ రావ్ ఆగిపోయాడు.

"ఆగిపోయావేం! చెప్పు! నీ మాట ఎప్పుడేనా కాదన్నానా" అన్నాడు లక్ష్మణ్.

"మనం ఇండియాను విడిచి పదిహేను సంవత్సరాలయింది. రమారమి అమెరికాలోనే సెటిలయాం. నేను భారత దేశంగురించి చాలా కలలు కంటుంటాను. నువ్వు నీ మిసెస్ ఊర్మిళతో కలిసి వెళ్తే బాగుండేది. కాని ఆమె మరో రెండు సంవత్సరాల వరకు వెళ్ళలేనంటోంది. బేబీని తీసుకొని అక్కడికి పోనంటోంది. నాకు ఎప్పుడూ తీరిక దొరకదు. కనీసం నీకేనా వెకేషన్ కలిసి వచ్చినందుకు సంతోషిస్తున్నాను. నీ కళ్ళతో నేను మన దేశాన్ని చూడాలనుకుంటున్నాను."

"బాగుంది. నువ్వేం చేయమంటే అది చేస్తాను."

"ముప్పై రోజుల షెడ్యూలులోను, ఒక రోజు నువ్వు నీ బంచ్ నుంచి విడిపోయి, మామూలు భారతీయుడిలా బ్రతికి రావాలి. ఆ రోజు నీ అనుభవం వినాలని కోరుతున్నాను."

"అంటే ఆర్డినరీ ఇండియన్‌గా?"

"అదే, అదే!"

"వన్ డే!"

"అవును. ఇరవై నాలుగు గంటలు"

"నేను ప్రామిస్ చేస్తున్నాను. ఒక రోజు నేనొక ఆర్డినరీ ఇండియన్ ఫ్యామిలీతో గడిపి వస్తాను."

ఆ సంగతే లక్ష్మణ్‌కి ఇప్పుడు జ్ఞాపకం వచ్చింది.

ఆ సంగతి తలచుకోగానే అతని గుండె ఝల్లుమంది.

అప్పుడే ఇరవై ఏడు రోజులు గడిచిపోయాయి.

ఇంతలో దూరంలో ఒకాయన కనిపించారు- అతను గేటు తోసుకుని లోనికి వస్తున్నారు. ఆయనను ఎక్కడో, ఎప్పుడో చూసినట్లు లక్ష్మణ్‌కి అనిపించింది. ముందుకొచ్చి అతన్ని గ్రీట్

చేశాడు. ఆయన ప్రొఫెసరు రామదాసుగారు. అతను కూడా లక్ష్మణ్‌ని గుర్తుపట్టారు. తన స్టూడెంటు అంత పెద్దవాడయినందుకు చాలా సంతోషించారు.

"గురువుగారూ! నాదో చిన్న కోరిక. మా అన్న గారు నన్నో రోజు ఒక ఇండియన్ ఫ్యామిలీతో గడిపి రమ్మన్నారు. ఈ సంగతి తెలిస్తే వేల కొలది ముందుకొచ్చి నన్ను ఆహ్వానిస్తారు. కాని నేను ఇన్‌కాగ్నిటోగా ఆ కుటుంబంతో గడపాలి. అది ఎరేంజ్ చేయమని కోరుతున్నాను."

రామదాసుగారు ఒక క్షణం ఆలోచించారు.

"అనకాపల్లి నుంచి మా తమ్ముడి కుటుంబం వచ్చింది. దైవ దర్శనాలు చేసుకున్నారు. మరో గంటలో తిరుపతి వెళ్ళిపోతారు. అక్కడో పూట గడిపి రేపు సాయంకాలం ఎక్స్‌ప్రెస్‌లో వెళ్ళిపోతారు... వారితో..."

"దట్ సూట్స్ మీ! నేను మీ శిష్యుడినని చెప్పండి. అంతకు మించి మరేమీ చెప్పొద్దు."

అంజనాద్రినగర్ చేరుకొన్నాక రామదాసు గారు ఒక కాటేజ్‌కి పోయి తమ్ముణ్ణి పిలిచి లక్ష్మణ్‌కి ఒక రోజు అన్ని సదుపాయాలూ చేయవలసిందని చెప్పి, మినిస్టరుగారిని కలియడానికి వెళ్ళిపోయారు.

అప్పటికి మధ్యాహ్నం ఒంటి గంట అయింది.

రామదాసు గారి తమ్ముడు వరదయ్య. అతని వాళ్ళు కాటేజీ ఖాళీ చేయడానికి సామానులు సర్దుకుంటున్నారు. అప్పుడతని అత్తగారు తిరుపతి లడ్డూల గురించి అల్లుడికి జ్ఞాపకం చేశారు.

ఇరవై అయిదు లడ్డూలు కావాలి. అందరూ తెమ్మని చెప్పారు. వరదయ్యతో లక్ష్మణ్ కూడా బయలుదేరాడు.

టోకెన్లు ఇచ్చే చోట క్యూలో రెండు వందల మంది దాకా వున్నారు.

"దేవుడి లడ్డూలు కొనుక్కోడానికి ఇంత క్యూ వుందా?" లక్ష్మణ్ ప్రశ్నించాడు.

"పూర్వం ఆలయంలో సులువుగా ఎన్ని కావలిస్తే అన్ని దొరికేవి. ఇప్పుడు చాలా ఇబ్బందిలో పడ్డాం" అన్నడు వరదయ్య.

"మనిషికి అయిదు కంటే ఇవ్వరు" అన్నాడు క్యూలో ముందున్న మనిషి.

"మరి మీకు పాతిక లడ్డూలు కావాలి కదా?" అన్నాడు లక్ష్మణ్.

"అయితే మీరు ఈవో గారి పర్మిషన్ తెచ్చుకోవాలి" అన్నాడు క్యూలో మనిషి. వాళ్ళిద్దరూ క్యూ లోంచి తప్పించుకుని ఈవో గారి దగ్గరికి పరుగెత్తారు. పర్మిషన్ దొరికేసరికి మరో గంట అయింది. పర్మిషను పట్టుకొని గుడి కావల లడ్డూలు అమ్మే చోటికి పోతే వందల కొద్దీ ప్రజలు క్యూలలో నిల్చున్నారు.

ఏం చేయడం?

"ఏ కంట్రాక్టరుకో ఇస్తే మాన్యుఫాక్చర్ అండ్ డిస్ట్రిబ్యూషను సులువుగా చేసేవాడు" అన్నాడు లక్ష్మణ్.

"లడ్డూలు దేవుడి ప్రసాదం. సంప్రదాయ ప్రకారం దేవాలయం స్టాఫ్ మాత్రమే తయారు చేయాలి" అన్నాడు వరదయ్య.

ఇద్దరూ లడ్డూలు కొనుక్కొని వచ్చేసరికి మూడు దాటింది.

అందరూ బస్సు స్టేషనుకు బయలుదేరారు. అక్కడ ప్రతి పాసింజరూ తల మీద పెట్టే మూటో పెట్టుకుని క్యూలో నిలబడ్డారు.

అప్పుడో ఎనౌన్సుమెంట్‌ను లక్ష్మణ్ విన్నాడు.

"ప్రొఫెసర్ లక్ష్మణ్ ఆఫ్ న్యూయార్క్ యూనివర్సిటీ- ప్లీజ్ రిపోర్ట్ ఇమీడియట్లీ టు ది గెస్టు హౌస్ - డీలక్స్ వాన్ వెయింటింగ్ ఫర్ యూ"

రామదాసుగారితో, తాను మరునాడు గ్రూప్‌ని మద్రాసులో కలుస్తానని టెలిఫోనులో చెప్పమన్నాడు లక్ష్మణ్. ఆయన మినిస్టరు గారి




Decorail®

కర్టెన్ కారియర్.

పెల్మెట్స్‌కు 21 వ శతాబ్దపు పర్యాయము

పెల్మెట్లను పనికిరాని పురాతనమైన వాటిగా డికొరైల్ ఎలా చేస్తుందో చూడండి :

- సులువుగాను మరియు తొందరగాను అమర్చుకోవచ్చు.
- దానిని మీయంతట మీరు అమర్చుకోడానికి ఒక 'కిట్' కూడా...... మరి వడ్రం మేస్త్రి అవసరం ఉండదు.
- టెలిస్కోపిక్ రైల్స్ వలన ఏ సైజులోగల కిటికీ/ ద్వారానికైనా అమర్చుకోడానికి అది చాలా అనుకూలంగా ఉంటుంది.
- చిరకాలం-మన్నుతుంది, పెయింటెడ్ మెటల్ మరియు ప్లాస్టిక్ భాగాలు.
- పెల్మెట్లకయ్యే ఖర్చు మీద కనీసం 20% వరకూ ఖర్చు కలిసొస్తుంది.
- ప్రత్యేకముగా తయారు చేయబడిన కర్టెన్ టేప్ మరియు కొక్కేలు ఆటోమేటిక్‌గా ట్రిపిల్ ప్లీట్స్‌ను ఇస్తాయి తద్వారా సులువుగా శుభ్రం చేసుకోవడానికి మరియు ఇస్త్రీ చేసుకోడానికి వీలవుతుంది.

FLASH - TL 10099

- కలపను ఆదా చేసి అడవుల రక్షణకు తోడ్పడండి.

Manufactured by: **AJAY WINDECOR PRODUCTS PVT. LTD.**
Regd. Office: Gurudeep - 2, Flat No. 12 Tulshibaugwale Colony,
Sahakar Nagar No. 2, Pune - 411 009. Phone - 436960. Fax - (0212) 444253

మెస్సర్స్ ఒంద్రి మెటల్ కార్పొరేషన్, 5-8-589, అబిద్ రోడ్, Iవ అంతస్థు, జమ్రూద్ టాకీస్ ఎదుట, హైదరాబాద్-500 001,
ఫోన్ నెం: 201375, 201489
ప్రాతినిధ్యములేని ప్రాంతములలో డీలర్‌షిప్ వివరములు ఆహ్వానింపబడుచున్నవి.

తొందరలో మరచిపోయారన్నమాట!

ఏం చేయడం?

లక్ష్మణ్ ముఖంలో ఆందోళన చూసి, ఏమ యిందని వరదయ్య అడిగాడు. ఏమీ లేదని నవ్వుతూ లక్ష్మణ్ చెప్పాడు. బహుశా రామదాసు గారు చెప్పారేమో మరి అనౌన్సుమెంట్ రాలేదు.

కిందికి పోయే బస్సు ప్రమాదానికి లోన యింది. ప్రయాణాలు ఆగిపోయాయి. ఈ మధ్య తుపానుకి పైకిపోయే రోడ్డు చెడిపోయింది. అందు చేత సాయంకాలం ఆరుకి బయలుదేరిన బస్సు తిరుపతి సత్రం చేరుకునేసరికి పది గంటల రాత్రయింది.

సత్రపు అధికారులు గదులు ఖాళీ లేవని బోర్డు పెట్టి హాయిగా పడుకుంటున్నారు. ఏం చేయడం? అందరూ నేల మీద కూర్చున్నారు. అందరికీ ఆకలిగానే వుంది. మధ్యాహ్నం తెలిసిన వాళ్లొకరు కళ్యాణం చేయించిన ప్రసాదం ఇస్తే అత్తగారు జాగ్రత్తగా రాత్రికి దాచారు. కారియరు తెరిచిన తరువాత తెలిసింది, పులిహోర కానీ, చక్రపొంగలి కానీ, దద్దోజనం కానీ తినడానికి యోగ్యంగా కాకుండా పాడయిపోయాయి.

అప్పుడందరూ ఒక నారాయణ భవనానికి పోయి టిఫిన్ తిని వచ్చారు.

ఒక అరగంటసేపు విచారణాధికారితో మంతనాలు జరిపిన తరువాత ఒక గది లభించింది. అప్పటికి పన్నెండయింది.

ఆడవాళ్ళు లోన పడుకున్నారు. వరదయ్య, లక్ష్మణ్ బయట వరండాలో పడుకున్నారు. లక్ష్మణ్‌కి బొంత పరిచారు. దుప్పటి కప్పుకోడానికి ఇచ్చారు.

ఒక్కసారిగా లక్ష్మణ్‌కి తెలివొచ్చింది. కాలి వేలిని ఏదో జంతువు కరిచినట్లయింది. అతను లేచి కూర్చున్నాడు. కుందేలంత పందికొక్కు పారిపోతోంది.

లక్ష్మణ్‌కి మతిపోయింది.

తిరిగి పడుకోడానికి ప్రయత్నించాడు.

మళ్ళీ తెలివొచ్చింది. ఒక కుక్క అతని కాలు మీద తల పెట్టుకుని పడుకుంది. దాని పిల్లలయితే దుప్పటిలో దూరి అతన్ని తాకుతూ వెచ్చగా పడుకున్నాయి.

సర్వాంగాలూ స్తంభించిపోయాయి లక్ష్మణ్‌కి.

బొంతా, దుప్పటీ కుక్కలకి వదిలేసి అతను గోడకు చేరబడి కూర్చున్నాడు.

గుంపులు గుంపులుగా వచ్చి దోమలతని శరీరం మీద దాడి చేశాయి.

దానికి అలవాటు పడి కునుకు తీసేసరికి తెల్లవారి పోయింది. పని మనిషి జల్లిన కళ్లాపు నీళ్ళలో తడిసి అతను మేల్కొన్నాడు.

## ☆ సమస్యాపూరణం

■ *28-2-92* సంచిక సమస్యకు పూరణ

■ సమస్య: సాని పొందులేని సరసుడెవరు?

■ **పూరణ:** తెలుగుభాషలోని తీయందనము గూర్చి ఒరులు చెప్పనేల? సరసులార! కవులలోన మేటి కవనంబులో అల్ల సాని పొందులేని సరసుడెవరు?

■ పూరణ: శ్రీ వాడ్రేవు వెంకట సత్యప్రసాద్

☆ ఈ వారం సమస్య:

జమునను చూడగా విజయశాంతి లభించె జయప్రదమ్మగన్ —

● ఈ సమస్యను పూరించి పత్రిక మీ చేతికి అందిన వారం రోజులలోగా 'సమస్యా పూరణం', ఆంధ్రజ్యోతి వీక్లీ, పో. బా. నెం: 712 విజయవాడ-520 010 చిరునామాకు పంపగోరతాం.

◆ నిర్వహణ: శ్రీ మంత్రాల రామకృష్ణశర్మ

గత వారం సమస్యకు పూరణ వచ్చే సంచికలో

లక్ష్మణ్ లేచి నిలబడ్డాడు. బాత్‌రూమ్‌కి పోవాలి. ఏం చేయడం? కామన్ లెట్రిన్‌కి పరుగెత్తాడు. వెయిటింగ్‌లో పెద్ద గుంపు. రైల్వే స్టేషన్‌కి పోదామని రోడ్డు మీదికి వచ్చాడు. పెద్ద సెలయేరొకటి రోడ్డు మీద పారుతోంది. పరికించి చూశాడు. డ్రెయిన్ బ్లాకయి కుళ్లు నీరు మహా ప్రవాహంగా సాగుతోంది. దాన్ని దాటితే స్టేషను.

ఎవరో చెప్పారు సులభ కాంప్లెక్సుకు పొమ్మని.

అక్కడ ముదుపు చెల్లించి దేహ బాధ తీర్చుకొని వచ్చేసరికి ఆరయింది.


సత్రవులో జన సంచారం మొదలయింది.

లక్ష్మణ్ వరండాలో కూర్చున్నాడు.

మధ్యాహ్నం ఒంటి గంట వరకూ అన్నీ భరించాలి.

ఏం చేయడం? ఎలా తప్పించుకోడం?

ఎమర్జన్సీ వస్తే ప్రొఫెసరు వెంకటేశ్వర్లు గారికి ఫోను చేయమన్నాడు రావ్. అతను కారు తీసుకొని వచ్చి సేవ్ చేస్తారు.




"నీ పుట్టిన రోజు ఎప్పుడు?"

"ఏమో, ఎవరికి జ్ఞాపకం? పాతికేళ్ళ నాటి సంగతి!"

— బుద్ధిగం పాండురంగారెడ్డి

లేచాడు లక్ష్మణ్, పబ్లిక్ టెలిఫోన్ దగ్గరికి పోదామని.

కానీ ఒక సంగతి అతనికి జ్ఞాపకం వచ్చింది.

ఇరవై నాలుగు గంటలు 'సాధారణ' భారతీయుడిగా కాలం గడుపుతానని అన్నకు 'ప్రామిస్' చేశాడు.

పక్క గదిలో యాత్రికులు ప్రయాణానికి సిద్ధమవుతున్నారు. వాళ్ళలో ఓ పెద్దావిడ లక్ష్మణ్ పక్కనున్న ఆమెతో మాట్లాడుతోంది. వాళ్ళు కొండ దిగి, దిగువ తిరుపతి, కాళహస్తి, చంద్రగిరి చూసుకొని ఇవాళ వెళ్ళిపోతున్నారు. ఆమె లడ్డూ ప్రసాదం ఆ మనిషి చేతిలో పెడుతూ, ప్రక్కనే వున్న లక్ష్మణ్ చేతిలో కూడా చిన్న ముక్క వుంచింది.

కళ్ళ కద్దుకొని ఆవిడ ప్రసాదం నోటిలో వేసుకుంది.

లక్ష్మణ్ కూడా అలాగే చేశాడు.

బ్రదర్‌శకు ఒక్క సంగతి చెప్పలేదు. లడ్డూ ప్రసాదం కొన్న మూడు రోజుల తరువాత తినవద్దని.

ఆ ప్రసాదం లోనికీ వెళ్ళకుండా, పైకీ రాకుండా లక్ష్మణ్ నోట్లోనే ఆగిపోయింది. 'హేరామ్' అనుకున్నాడో... 'ఏడుకొండలవాడా' అనుకున్నాడో తెలీదు. ■